ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను
* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.
96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం, జనవరి 31, 2026
పేజీలు: 9



# అంతా భ్రాంతియేనా

## ఆశలకు ఆవిరి

**భీంగల్ జనవరి 30 ప్రజా జ్యోతి**

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మునిసిపల్ ఎన్నికలు వాయిదాల మీద వాయిదాలు పడుతూ ఎట్టకేలకు ఎన్నికల నగారా మోగడం తో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. భీమ్ గల్ పట్టంలో రెండవ మున్సిపాలిటీ ఎన్నికలు కావడంతో ఎన్నికల్లో బరిలో ఉండాలన్న కుతూహంతో ఎంతో మంది ఆశావహులు ముందుగానే వార్డుల ను ఎంచుకొని పోటీకి సిద్ధమయ్యారు. కొన్ని వార్డులలో ఎన్నికల నగారా మోగక ముందు నుండే ప్రచారాలు కొనసాగించారు.
ఏ వార్డునుంచైతే తాము పోటీచేయలనుకున్నారో -మిగతా 2లో..





### డి-46 కెనాల్ బాలిక మృతి కేసులో

# కీలక మలుపు

## కన్న తండ్రే హత్య చేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడి





బోధన్ జనవరి 30 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిధిలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామ శివారులో ఉన్న నిజాం సాగర్ డి--46 కెనాల్‌లో గుర్తుతెలియని బాలిక మృతదేహం లభ్యమై గురువారం తీవ్ర సంచలనం సృష్టించిన ఘటనలో -మిగతా 2లో..

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



2 లో

### ఈ కలుషిత వాతావరణంలో

# బతకలేం

- ఎంఎస్ఎన్ కంపెనీ కెమికల్ ఫ్యాక్టరీ
- ఇంకెన్నాళ్లు ఈ ఫ్యాక్టరీ నడుపుతారు
-ఓవైపు ప్రజల ప్రాణాలు పోతున్నాయి
-అంతుచిక్కని రోగాలు అనారోగ్యంతో బాధితులు
-ఇంకా ఇతర ఫ్యాక్టరీలకు అనుమతుల..
-ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి
- వారి సమాచారం సేకరించారా...
వారి నష్టాన్ని అంచనా వేయరా..?



కామారెడ్డి (ఆర్.సి)భిక్కనూర్ జనవరి 30 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలో గతంలో నిర్మించిన ఎమ్మెస్ ఎన్ కంపెనీ ప్రభావం వలన చుట్టుపక్కల ప్రాంతాలు విపరీతంగా కాలుష్యానికి గురవుతున్నాయి. అంతుచిక్కని వ్యాధులు నానా రకాల రోగాలతో కలిసిత వాతావరణం ఏర్పడింది. అంతేగాక భూగర్భ జలాలు సైతం రంగు మారాయి. -మిగతా 2లో..

# అంతా భ్రాంతియేనా

ఆ వార్డ్ ఓటర్లకు అందుబాటులో ఉంటూ మంచి చెడ్డలు తెలుసుకున్నారు.పండుగ లకు ఆయా వార్డుల్లో పెద్ద మొత్తంలో బహుమతులుఇస్తూ ఓటర్లను మచ్చిక చేసుకుంటూ వచ్చారు.కొన్ని వార్డుల్లో కొంత మంది అధికార , ప్రతిపక్ష ,పార్టీ ఆశావహులు రిజర్వేషన్లు మాకనుకూలంగానే వస్తాయన్న ధీమాతో పోటాపోటీ గా డబ్బులు ఖర్చు చేసుకున్నారు. రిజర్వేషన్ల ప్రకటన వెలువడనంతవరకు ఉత్కంఠంగా రిజర్వేషన్ల ప్రకటన కోసం ఎన్నో ఆశాలతో ఉన్నారు.కానీ రిజర్వేషన్ల ప్రకటన అనుకూలంగా కాకుండా ప్రతికూలంగా రావడంతో అంతా భ్రాంతియేన అన్న చెందంగా మారింది. ధీమాతో ఉన్న ఆశావహుల ఆశలు ఆడియా సలయ్యాయి.ధీంతో గత కొన్ని నెలలుగా పడ్డ శ్రమ పెట్టిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరైందని కొంతమంది ఆశావహులు అసంతృప్తి లో ఉన్నారు.

**వ్యూహ రచనలో ఆశావహులు**

మహిళా ఓటర్లే కీలకం

భీంగల్ మున్సిపల్ రిజర్వేషన్ తో నిరుత్సానికి గురైన ఆశావహులు తమకు అనుకూలంగా ఉంటాయనుకున్న పరిస్థితులు ప్రతికూలంగా మారిపోయినట్లైంది.ఏదేమైతేనేం తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతికూల పరిస్థితులను కూడ అనుకూలంగా మార్చుకొని ముందుకు సాగి ఓట్లను అభ్యర్థించే పనిలో నిమగ్నమవుతున్నారు.రిజర్వేషన్ల కు తగినట్లుగానే బరిలో నిలువడానికి అడ్డంకులను అధిగమించాలని కొత్త వ్యూహారచనను రూపకల్పన చేస్తున్నారు. దాదాపు అన్ని వార్డులో మహిళా ఓటర్లే అధికంగా ఉండడంతో వారి సమస్యల పరిష్కార సాధనకు కృషి చేస్తామని వారి ఓట్లే కీలకం కానున్నందున ఏవిధంగానైన ఓట్లను రాబట్టుకోవలని చూస్తున్నారు. ఎన్నికల కాలవ్యవది కూడా తక్కువగా ఉండడంతో కార్యక్షేత్రంలో కసరత్తు చేస్తున్నారు.ఒక్కొక్క వార్డుల్లో సుమారు ఐదుగురి పైన ఆశావహులు పోటీకి సుముఖత చూపుతున్నారు.అధికార ప్రతిపక్ష , స్వతంత్రులు, సైతం ఎవరి గెలుపుధీమాలో వారున్నారు.బీ ఫామ్స్ కేటాయించిన మరు క్షణం ఎన్నికల వేడి మరింత జఠిలం కానుంది.ప్రత్యర్థులు అధికార పార్టీ పొరపాట్లను బలహీనతలను తేట తెల్లం చేస్తూ ఇందులో వెనుకాడేది లేదంటూ ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.కాంగ్రెస్, తెరాస, భాజపా, రెబల్స్ స్వాతంత్రులు ఎవరి పంథాను వారు అనుసరిస్తూ ఓటర్లని ప్రసన్నం చేసుకోనున్నారు.ఎంతటి జఠిలమైన సస్యలున్న కేవలం ఎన్నికల్లో వాటికి పరిష్కార మార్గాలు లభిస్తాయని వివిధ సాజిక వర్గాలు భావిస్తున్నాయి.వ్యక్తిత్వ సామూహిక సామాజిక మున్నగు సమస్యలను అభ్యర్థుల దృష్టికి తెనున్నారు. తద్వారా పరిష్కారాలు లభిస్తాయని ఓటర్లు భావిస్తున్నారు. ఎన్నికల్లో ఓటర్ల నాడిని పసిగట్టడం ఓటర్లను విశ్వసించడం తలకు మించిన బారంకానుంది.పుట్టెడు సమస్యలున్నా వాటిని అధగమించిననపుడే ఓటర్ల హృదయాల్లో నిలుస్తామన్న భావనతో ఉన్నారు.అప్పుడే విజయానికి మార్గాలు లభిస్తాయని.మౌలిక సదుపాయాల కల్పనలో విశేష కృషి జరిగితేనే ఒక గాడిన పయనించడానికి మార్గం సుగమౌతుందన్న భావంతో ముందుకెళ్లనున్నారు ఆశావహులు.

## ఈ కలుషిత వాతావరణంలో

# బతకలేం

బోరు సైతం నుండి కలుషిత వాటర్ పంట పొలాలు పారుతున్నాయి. ఈ ఫ్యాక్టరీ నుండి వచ్చే విష పదార్థాల ద్వారా సమీపంలో ఉన్న చెరువులో కలుషితం చేయడం వలన చెరువులోని చేపలు గతంలో చనిపోయాయి వాటికి సంబంధించి చేపల చెరువుకు ఆరు లక్షల రూపాయలు చెల్లించారు. ఈ విధంగా ఒక ప్రాణం ఖరీదు ఎంత..? విలువైన ప్రాణాలు పోతుంటే పట్టించుకోని యాజమాన్యం, అదేవిధంగా రాజకీయ అండదండలతో బాధ్యత మరిచిన ఎంఎస్ఎన్ కంపెనీ, ఈ కలుషిత వాతావరణంతో పర్యావరణం లో మార్పులు ఏర్పడి యువకులకు సంతానోత్పత్తి కలకపోవడం, అతి త్వరలోనే వృద్ధాప్యం రావడం, డాక్టర్లకు అంత చిక్కని వ్యాధులు మొదలవుతున్నాయి. ఈ కెమికల్ వ్యర్థ పదార్థాల ద్వారా మానవ శరీరంలోని కండరాలు, నరాలు, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమైన వ్యాధులతో కూడిన శరీరంతో ఆసుపత్రుల పాలవుతున్నారు. వేల రూపాయలు ఖర్చులు పెడుతూ లక్షల లక్షలు అప్పులు చేస్తూ ప్రాణాలను కూడా కాపాడుకోలేకపోతున్నారు ఇదంతటికి కారణం ఈ ఎమ్మెస్ అండ్ కంపెనీ ఏర్పడిన నుండి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ మధ్యకాలంలో ప్రజలపై ప్రభావం చూపుతుంది. అని ఏకతాటిపై ఆయా గ్రామాల ప్రజలు ఐక్యమత్యంగా జేఏసీ ఏర్పాటు చేసి ఈ ఫ్యాక్టరీ వద్దు మూసివేయాల్సిందే అనే నినాదంతో ఏకతాటిపై పోరాడుతున్నారు అంతేగాక గతంలో కూడా 180 రోజులు నిరాహార దీక్ష చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో మరో కంపెనీకి అనుమతుల కొరకు











ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా అధికారులు రావడం గమనించి మండల బందుకు శాంతియుతంగా పిలుపునివ్వడం జరిగింది ఈ పిలుపు విజయవంతం జరగడంతో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు సమాచార సేకరణ తీసుకున్న పిదప ప్రజలకు ఎలాంటి సమాచారం ఇప్పటివరకు అందివ్వలేదు అంతేగాక ఆ ఫ్యాక్టరీని రద్దు చేస్తున్నట్లు ధృవీకరణ కూడా స్పష్టత లేదు. అదేవిధంగా ప్రస్తుతం నడుస్తున్న ఎంఎస్ఎన్ కంపెనీ మూతపడాలని ఈ యొక్క కంపెనీకి అనుమతులు రద్దు చేస్తూ ప్రజాప్రభుత్వం అయినటువంటి కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం ఈ యొక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకొని మానవ మనుగడకు ముప్పు రాకుండా భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొని ఈ యొక్క మండల ప్రజలకు ఎంఎస్ఎన్ కంపెనీ ద్వారా విముక్తి కలిగించాలని ప్రభుత్వాన్ని స్థానిక ప్రజలు కోరుతున్నారు



# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్

కామారెడ్డి ప్రతినిధి జనవరి 30. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు.

జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తేదీ 31వ తేదీ కాగ,తదుపరి ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, ఎఫ్ ఎస్ టి,ఎస్ఎస్ టి బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ, వెబ్‌కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్సుల సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డిఓ వీణ,మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ జితేందర్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డి-46 కెనాల్ బాలిక మృతి కేసులో

# కీలక మలుపు



శుక్రవారం కీలక మలుపు చోటుచేసుకుంది.పోలీసులు బాలిక ఆచూకీని నిర్ధారించగా, మృతురాలు మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా ముద్కేడ్ తాలూకా కేరూర్ గ్రామానికి చెందిన పాండురంగ బాబురావు, అంకిత దంపతుల కూతురు ప్రాచీ (6) గా గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించారు.ఈ కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాలిక తండ్రి పాండురంగ బాబురావును అదుపులోకి తీసుకొని విచారించగా, తన కూతురు ప్రాచీని తానే కెనాల్‌లో పడేసి హత్య చేసినట్లు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కన్న తండ్రే చిన్నారిని హత్య చేయడం పట్ల స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది.అయితే,కన్న కూతురిని కన్న తండ్రే హత్య చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?ఈ అమానుషానికి గల అసలు కారణం ఏంటి?కుటుంబ కలహాలా? లేక మరేదైనా మర్మం దాగి ఉందా?అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.బాలిక తల్లి అంకిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అమానుష ఘటనకు కారణమైన నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడుతుందా..? కన్న తల్లికి కడుపుకోతే మిగులుతుందా..? అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ ఘటన సమాజాన్ని కుదిపేస్తుండగా, చిన్నారి హత్య కేసును పోలీసులు ఏ కోణాల్లో దర్యాప్తు చేస్తారు? అసలు నిజాలు వెలుగులోకి వస్తాయా...? అన్న ఆసక్తి నెలకొంది.

# మహిళా సంఘాల సన్మానంతో పాలకవర్గానికి ఘన స్వాగతం





**రాజంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్ గ్రామపంచాయతీ మహిళా సమైక్య భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి మహిళా సంఘాల సభ్యులు ఘన సన్మానం నిర్వహించారు. సర్పంచ్ కీసర్ కృష్ణ, ఉపసర్పంచ్ బూరుగుపల్లి వెంక గౌడ్, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ వర్కర్లను 95 మహిళా సంఘాల ప్రతినిధులు శాలువాలు కప్పి, పూలగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కీసర్ కృష్ణ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికే రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాలతో పాటు మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. మహిళలు స్వావలంబనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామ సంఘాల నాయకులు ఒబిలు వివో ఏలు సిసి గంగా ప్రసాద్‌తో పాటు గ్రామ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జనసేన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సరిత మానేకర్

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 30. (ప్రజాజ్యోతి)**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి మున్సిపాలిటీ26 వ వార్డు నుండి జనసేన పార్టీ అభ్యర్థిగా సరిత మానేకర్ గురువారం విజయవంతంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమం జనసేన పార్టీ ముఖ్య నాయకులు మచ్చా సుధాకర్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సరిత మానేకర్‌కు తమ మద్దతును ప్రకటించారు.

అర్హత కలిగిన వ్యక్తిగా, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో ముందుకు వచ్చిన సరిత మానేకర్ నామినేషన్ సందర్భంగా జనసేన పార్టీ గడ్డిమట్ట స్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం కలిగిన పార్టీగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, నేరుగా ప్రజల మధ్య ఉండే పార్టీగా జనసేనకు విశేష ఆదరణ లభిస్తోంది. 26 వార్డులో జనసేన పార్టీకి లభిస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉండటంతో పాటు, వ్యక్తిగతంగా సరిత మానేకర్‌కు స్థానిక ఓటర్ల నుంచి వస్తున్న మద్దతు, ఆదరణ గమనార్హమని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వార్డు అభివృద్ధి, మౌలిక



సదుపాయాలు, మహిళలు మరియు యువత సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తామని సరిత మానేకర్ ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వార్డు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# నర్సింగ్ రావుపల్లిలో ఎంపీడీవో శివకృష్ణ పర్యటన





**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 30**

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావుపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో శివకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా పనులు జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని ఎంపీడీవో సందర్శించారు. అక్కడ నాటిన వివిధ రకాల మొక్కలకు స్వయంగా నీరు పోసి, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాల సంరక్షణలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని, ఇవి గ్రామానికి ఊపిరిలా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు--ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో శివకృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కారోబార్ నందు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

**రాజంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని అరగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి రామ్మోహన్ హాజరై మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన 750 మంది రైతులను సంఘ సభ్యులుగా చేర్చాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా రైతులకు మెరుగైన ధరలు, ఆర్థిక లాభాలు, మార్కెటింగ్ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంఘ సభ్యత్వం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధ్యతాధికారి మసియొద్దీన్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రాజంపేట శాఖ నిర్వాహకురాలు శాంతాదేవి, సంఘ కార్యదర్శి సాయిలు, సిబ్బందితో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# పశు వైద్య శిబిరం





**రామారెడ్డి జనవరి 30 (ప్రజాజ్యోతి)**

రెడ్డిపేట్ గ్రామంలోని పశు వైద్యశాల ఆవరణలో పశుసంవర్ధక శాఖ మరియు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగిందని మండల పశువైద్యాధికారి డా. రాంచందర్ తెలిపారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ నాగులపల్లి రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పాడి రైతులు ఈ ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ పాడి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నిర్వహించిన పశు వైద్య శిబిరంలో 11 సాధారణ చికిత్సలు, 31 గర్వకోశ వ్యాధుల చికిత్సలు, 4 కృత్రిమ గర్భధారణలు, 15 దూడలకు నట్టల నివారణ చికిత్సలు నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారి డా. రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వి ఎల్ ఓ శ్రీనివాసరావు, నారాయణ జె వివో, రమేష్ వి.ఎ, ఆంజనేయులు, బాలమణి, గ్రామ పాడి రైతులు రవీందర్, రమేష్ , సుధాకర్, అశోక్, మొగ్గం రాజం లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సమరానికి బిఆర్ఎస్ శంఖరావం

**గాంధారి, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ఫారం--ఏ పత్రాలను కామారెడ్డి అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్, సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు, మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు, గాంధారి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శివాజీ రావు, తాడ్వాయి మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు, జుక్కల్ నియోజకవర్గ యువ నాయకుడు హరీష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లి విజయం సాధించేందుకు సమిష్టిగా కృషి చేయనున్నట్లు తెలిపారు.





# విద్యాభివృద్ధికి సేవలందించిన ఉపాధ్యాయుడికి పదవి విరమణ

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 30**

నిజాంసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయుడు రాంరెడ్డి శుక్రవారం అధికారికంగా పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన రాంరెడ్డి, ప్రతి ఉపాధ్యాయుడికి పదవి విరమణ అనేది సహజ ప్రక్రియేనని, అయితే ఉపాధ్యాయుడిగా చేసిన సేవలు, విద్యార్థుల భవిష్యత్తులో వేసిన బాటే శాశ్వతమని అన్నారు. తన సేవాకాలంలో విద్యాభివృద్ధి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి రాంరెడ్డి అందించిన సేవలను పలువురు ప్రశంసించారు. పాఠశాల అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని, అనేక మంది విద్యార్థులను ఉత్తమ భవిష్యత్తు దిశగా నడిపించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని వక్తలు పేర్కొన్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో మండల ఎంఈఓ తిరుపతిరెడ్డి పాల్గొని రాంరెడ్డి సేవలను కొనియాడారు. అలాగే పలు పాఠశాలల ఉపాధ్యాయులు,



విద్యార్థులు, సిబ్బంది తదితరులు హాజరై శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు భావోద్వేగంతో తమ గురువుకు వీడ్కోలు పలికారు.

# సియం కప్ మండల స్థాయి పోటీలు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 30**

బీబీపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీ యం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం రోజున బీబీపేట సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాత్విక మాట్లాడుతూ పిల్లలు ఫోన్ లకు దూరంగా ఉండటంతో పాటు ఆటల పై దృష్టి సారిస్తే మానసికంగా మరియు ఆరోగ్య పరంగా ఎదుగుదల ఉంటుందని సర్పంచ్ తెలిపారు. యువత మత్తుకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులకు కూడా ఇబ్బంది పేదుతున్నారని వారు తెలిపారు. కనుక యువత మత్తుకు దూరంగా ఉండి ఇట్టి క్రీడలలో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. శుక్రవారం జరిగిన కబడ్డీ బాలుర విభాగంలో బీబీపేట జట్టు ప్రథమ స్థానం సాధించగా, తుజాల్పూర్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది, ఖో ఖో బాలురు బీబీపేట ప్రథమ స్థానంలో, షేర్ బిబిపేట్ ద్వితీయ స్థానంలో, వాలీబాల్ బాలురు ప్రథమ స్థానంలో తుజాల్పూర్, ద్వితీయ స్థానం బీబీపేట్,



వాలీబాల్ బాలికలు ప్రథమ స్థానంలో తుజాల్పూర్, ద్వితీయ స్థానంలో మహమ్మదాపూర్, ఖో ఖో బీబీపేట్, ద్వితీయ స్థానంలో మహమ్మదాపూర్, కబడ్డీ బాలికలు ప్రథమ స్థానం లో బీబీపేట్, జనగామ జట్టు ద్వితీయ స్థానాన్ని పొందింది. విజేత జట్లను క్రీడా నిర్వాహకులు అభినందించారు. ఈ పోటీలు గ్రామీణ క్రీడల్లో ప్రతిభను వెలికి తీస్తున్నాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎం పీ ఓ అబ్బ గౌడ్, ఎంఈఓ అశోక్, సర్పంచ్ ఎద్దుల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాత రాజు, సెక్రటరీ రమేష్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పెద్దలు, పుర ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకో

### మత విద్వేష వ్యాఖ్యలపై. మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆసిఫ్ ఆగ్రహం



బీబీపేట మండల కేంద్రంలో మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ ఆసిఫ్ విలేకరుల సమావేశంలో ఆసిఫ్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి రోడ్డుపై ఫ్యామిలీతో నిరసన తెలుపుతూ అక్కడ ఉన్న పోలీస్ అధికారితో బూతు మాటలు తిడుతూ ముస్లిం పోలీస్ అధికారిని ఇష్టం వచ్చినట్టు తిట్టడం సరైన పద్ధతి కాదని . మతం పేరుతో తుర్కోడు అని నోటికి వచ్చిన విధంగా ఒక వర్గం ప్రజలను కించపరుస్తూ మాట్లాడిన కౌశిక్ రెడ్డి నీ పద్ధతులు మార్చుకోని గతంలో నీ బ్రతుకు ఒకసారి ఆలోచించుకో ప్రాణ బిక్ష పెట్టుమని నువ్వు నీతో పాటు నీ ఫ్యామిలీ మొత్తం ఓటు అడుక్కున్నారు. ముస్లిం సోదరుల కాళ్ళు మొక్కి ఆరోజు ఓట్లు వేయించుకొని ఈరోజు మదమెక్కి ఒక మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నావ్ తస్మాత్ జాగ్రత్త. నీ అహంకార పూరితమైన మాటలను ముస్లిం సమాజం మరియు ప్రజలు ఉపేక్షించబోరని కచ్చితంగా వచ్చే ఎలక్షన్లో నీకు ఓటుతో బుద్ధి చెప్తారని మాజీ కోఆప్షన్ సభ్యులు ఆసిఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. మీరు అన్న మాటలకు క్షణమే క్షమాపణ చెప్పాలి లేకుంటే నీపై చట్టపరంగా పోరాడుతామని హెచ్చరించడం జరిగింది.

## హింద్ ది చాదర్ 350వ మహోత్సవానికి ఘన ఆహ్వానం

**గాంధారి, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

హింద్ ది చాదర్ 350వ సంవత్సరం మహోత్సవాన్ని పురస్కరించుకొని నాందేడ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్‌కు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తెలంగాణ రాష్ట్ర లబానా సంఘం అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు దల్లు సింగ్ చొపడే, గోపాల్ సాభ్లె (ఆదిలాబాద్) తదితరులు ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. హింద్ ది చాదర్ 350వ మహోత్సవం చరిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు లబానా నాయకులు, కారోబార్ లు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# లెప్రసీ వ్యాధిపట్ల అపోహలు వద్దు

**– డాక్టర్ సురేష్**

**రామారెడ్డి జనవరి 30 ( ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లెప్రసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవరి 30న 2026 మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో లెప్రసి కుష్టి వ్యాధి వ్యతిరేక దినం సమావేశం నిర్వహించి కుష్టి వ్యాధి ఎలా సోకుతుంది. వాటి లక్షణాల గురించి మాట్లాడి జనవరి 30ని కుష్టి వ్యతిరేక దినముగా భావించాలని మహాత్మా గాంధీజీ కుష్టి వ్యాధి నివారణకు చేసిన కృషి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గుర్తింపుగా వర్ధంతి రోజైన జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు ఈ 15 రోజులు జిల్లా వ్యాప్తంగా ఈ స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహించబడుతుంది. అనంతరం కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కుష్టి వ్యాధి నివారణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలలో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని డాక్టర్ సురేష్ సూచించడం జరిగింది. రామారెడ్డి మండలం ను కుష్టు రహిత మండలం గా మార్చాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ చైతన్య, పిహెచ్చి మెడికల్ అండ్ హెల్త్ స్టాఫ్, సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేట్ అట్టహాసంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



**నాగిరెడ్డిపేట్, జనవరి30(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఐదు క్లస్టర్ల నుంచి క్లస్టర్ల నుంచి 5 జట్ల చొప్పున పాల్గొన్నాయని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను



వెలికితీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారని అన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ రాజేశ్వర్, ఎస్సై భార్గవ్ గౌడ్, గోపాల్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాంరెడ్డి, వివిధ గ్రామాల సర్పచులు పీఈటీలు రాధిక, సుకుమార్, స్వప్న, సబాత్, సంతోష్ పాల్గొన్నారు.

# గద్దర్ వాగ్గేయ గురువు లచ్చుమమ్మ

**-జనవరి 31 గద్దర్ 78 వ జయంతి**

**- జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్**

**రామారెడ్డి జనవరి 30 (ప్రజాజ్యోతి)**



గద్దర్ అనే మారుపేరుతో ప్రాచుర్యం పొందిన 'గుమ్మడి విఠల్ రావు' అనే ఒక సామాన్యమైన మానవుడు మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలోని అంటరాని దళిత కుటుంబంలో గుమ్మడి లచ్చుమమ్మ, గుమ్మడి శేషయ్య అనే దంపతులకు ఐదవ సంతానంగా 1948, జనవరి 31 నాడు జన్మించారు. ఆయన కుటుంబ సభ్యులలో అందరికన్నా చిన్నవారు. తల్లి లచ్చుమమ్మ తూప్రాన్ తాలూకా మూసాయిపేట గ్రామానికి చెందిన వారు. గుమ్మడి విఠల్ చిన్ననాటి నుండి తండ్రి కన్నా ఎక్కువగా తల్లిని అనుసరించేవారు. గుమ్మడి విఠల్ రావు తల్లి లచ్చుమమ్మ సగటు పల్లెటూరి మహిళ. ఆమె పేద దళిత మహిళగా జీవితాన్ని గడిపారు. ఆమె ఊరిలోనే ఉంటూ వ్యవసాయ కూలీగా జీవనాన్ని సాగించారు. ఆమెకు చిన్న కొడుకు విఠల్ మీద అమితమైన ప్రేమ కలదు. ఒక రకంగా తల్లి ప్రేమలో చిగురించారు విఠల్. ఈ రకంగా అందరికన్నా చిన్నవాడైన విఠల్ రావు తన తల్లి దగ్గరే ఎక్కువగా గడిపారు. అందువలన ఆయన పాటలు, సాహిత్యం మరియు ఆలోచనా విధానం అంతా తల్లి నేపథ్యంతోనే ముడిపడి ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే విఠల్ రావు ఆరోయేట వచ్చే వరకు 'తల్లి లోకం'గా ఆడుతూ పాడుతూ అలసటే లేకుండా ఆహ్లాదంగా జీవించారు.

**గుమ్మడి విఠల్ రావు వాగ్గేయ గురువు..!**

తల్లి లచ్చుమమ్మ. ఆయన తల్లి లచ్చుమమ్మతో అత్యధిక ప్రేమానురాగాలు కలిగి ఉండేవారు. లచ్చుమమ్మ కంఠస్వరం చాలా శ్రావ్యంగా ఉండేది. ఆమె మట్టి వాసనలు గుబాలించే పల్లె పాటలు మరియు జానపద పాటలు చాలా బాగా రాగయుక్తంగా పాడేవారు. ఆ పాటలను విఠల్ రావు శ్రద్ధగా వింటూ తల్లిని అనుకరించేవారు. ఆ తల్లి విఠల్ రావుకి ప్రేమను మరియు పాటలను రంగరించి పోశారు. ఆ రకంగా తల్లి ప్రభావంతో విఠల్ రావుకి బాల్యంలోనే జానపద పాటలు మరియు వాటి బాణీలు బాగా వంటబట్టాయి. విఠల్ రావు తన తల్లి దగ్గరే జానపద పాటలు నేర్చుకొని పాడేవారు. పాఠశాలకు సెలవులు ఉన్న రోజుల్లో విఠల్ రావు తల్లితో పాటు కూలీ పనులకు వెళ్తూ శ్రమలోని బాధను మరియు ఆనందాన్ని చిన్నతనంలోనే అనుభవించారు. ఆయన ఆయా పనుల్లో ఉండే పని - పాటలను విని గొంతెత్తి రాగయుక్తంగా పాడేవారు.

**గుమ్మడి విఠల్ రావు...!**

సూక్ష్మగ్రాహి. ప్రతి విషయాన్ని చాలా తేలికగాను గ్రహించగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉండేవారు. ఆయన చిన్నప్పుడు చదువుకుంటూనే తల్లితో పాటు కూలీ పనులకు వెళ్లేవారు. అక్కడ కూలీలు పాడే పాటలు వినేవారు.ఆ పాటలను బడిలోనూ, ఊరిలోనూ పాడేవారు. అలా పాటలు పాడడం ద్వారా విఠల్ రావు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పరిచయమయ్యారు. విఠల్ రావు తల్లి నుండి పాటలను మాత్రమే కాదు మానవత్వాన్ని కూడా పుణికిపుచ్చుకున్నారు. విఠల్ రావు చిన్ననాటి జీవితాన్ని పరిశీలిస్తే తల్లితో పాటు పొలంలో పిడకలు ఏరేవారు మరియు పేడ తట్టలు మోసేవారు. విఠల్ పేడ తట్టలు మోస్తున్నప్పుడు తన చుట్టూ ఉండే కష్టజీవులని చూసి వారు ఆలపించిన



పాటలను ఆయన తన 'బుర్రకథ ఖాన్ వేషం'లో అత్యద్భుతంగా ప్రదర్శించారు. విఠల్ రావు తల్లితో పాటు కూలీ పనులకు వెళ్తూ ఒకపక్క శ్రమలోని ఆనందాన్ని, మరోపక్క బాధలను చిన్నతనం లోనే అనుభవించారు. ఆయా పనులలో వ్యక్తమయ్యే పాటలను శ్రద్ధగా ఆలకించి క్రమంగా గొంతెత్తి పాడేవారు. ఆయన పాటలను ప్రజలు చాలా ఇష్టంగా ఆదరించేవారు. ఆయన భజన పాటలు, తత్వ పాటలు మరియు చిరుతల రామాయణం పాటలు పాడారు. అంతిమంగా విఠల్ రావు తల్లి నుండి కష్టించే తత్వం మరియు మానవత్వం లను పుణికిపుచ్చుకొని సమాజ దార్శనికతలను అలవరచుకుని తన బతుకును సమున్నతంగా తీర్చిదిద్దుకోవడానికి ఆయన నిత్య కృషీవలుడిలా గొప్ప త్యాగపూరిత జీవితాన్ని గడిపి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.

**తల్లి లచ్చుమమ్మ..!**

'గద్దర్ పాటలకు పల్లవి'గా నిలిచారు. దాదాపుగా ఆయన రాసిన పాటలన్నింటికి ఆమె బాణీలు మరియు భావాలు అందించారు. ముఖ్యంగా గద్దర్ పాటలు నక్సల్బరీ తరం నుండి పుట్టుకువచ్చాయి. ఆయన ముఖ్యంగా 'రాయడం కన్నా తన నోటి నుండి వచ్చే ప్రతి మాటని పాట'గా మలచుకున్నారు. 'సిరిమల్లె చెట్టుకింద లచ్చుమామ్మో లచ్చుమమ్మ / సినబోయి కూర్చున్నా వెందుకమ్మా ఎందుకమ్మా' అనే పాటలో గద్దర్ తన తల్లి లచ్చుమమ్మని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన ఈ పాటలో 'తల్లి లచ్చిమమ్మని విప్లవోద్యమం వైపు సార్వజనీనం చేస్తూ పీడిత ప్రజానీకం ఎర్రదండులో చేరి సకల సమస్యలను పరిష్కరించుకోవాలి' అని నిర్దేశించారు. 'ఏడిస్తే ఏమి సాధించలేవు అని, ఎర్రదండులో చేరి మీ సాటి చెల్లెళ్లతో కలిసి మీ కొడుకును కలిసి పీడిత ప్రజల విముక్తికి పోరాటం' చేయాలి అని ఆయన ప్రాగుక్తీకరించారు. నిజానికి గద్దర్ ఈ పాటని రాసిన కాలానికి అసలు ఎర్రదండు లేదు. కాని ఆయన ఊహాచిత్రాన్ని ఆ విధంగా అత్యద్భుతంగా ఆవిష్కరించడంలో ఆయనకు మరెవ్వరూ సాటి రారు. ఈ రకంగా ఆయన తల్లి లచ్చుమమ్మ 'వాగ్గేయ గురువు' గాను విశిష్ట పాత్రను పోషించి అంతిమంగా గద్దర్ ని 'ప్రజా గాయకుడు' గాను తీర్చిదిద్దారు.

## అదనపు కలెక్టర్‌కు బిఆర్ఎస్ ఏ -ఫామ్



**రాజంపేట, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు బిఆర్ఎస్ నాయకులు ఏ--ఫామ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కే. చంద్రశేఖర రావు, జారీ చేసిన ఆర్డర్ కాపీని అధికారులకు అందజేశారు. కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు పార్టీ కుఇంచార్జ్ బాధ్యతలను అప్పగిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు నాయకులు తెలిపారు. పార్టీ నిర్ణయాల అమలుకు అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపి గౌడ్, జాకంటి మోహన్‌రెడ్డి, గూడెం బాలరాజ్, బిక్కాజీ బలవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు



**రాజంపేట జనవరి 30 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట మండల స్పెషల్ ఆఫీసర్ అపర్ణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా సీఎం కప్ క్రీడలు గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కప్ మండల కమిటీ చైర్మన్, రాజంపేట ఎంపీడీవో బాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు, రాజంపేట గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీవిద్య, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వామి గౌడ్ పీడీ, అరుణ పీడీ (గర్ల్స్ హైస్కూల్), తలమడ్ల పీడీ బాలు, ఆరుగొండ పీడీ సంతోష్, కొండాపూర్ పీడీ అరుణ, గుందారం పీడీ స్రవంతి, బసవన్నపల్లి పీఈటీ నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, రాజంపేట గ్రామపంచాయతీ సెక్రటరీ అశోక్‌కుమార్, మండలంలోని గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీవో సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు.



# రైతు రిజిస్ట్రీలు, ఎరువుల దుకాణాల తనిఖీ



**గాంధారి, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని డీపీఓ పోతంగల్ కలాన్ గ్రామంలో శుక్రవారం రైతు రిజిస్ట్రీలను మండల వ్యవసాయ అధికారి రాజలింగం తనిఖీ చేశారు. రైతులకు ప్రభుత్వం నుంచి అందే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకునే విధంగా పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు.అదేవిధంగా గండివేట్ గ్రామంలో వరి పొలాలను సందర్శించి పంటల స్థితిగతులపై రైతులతో చర్చించారు. అనంతరం సర్వాపూర్ గ్రామంలో రైతు రిజిస్ట్రీలను కూడా పరిశీలించినట్లు తెలిపారు.పోతంగల్ కలాన్, గాంధారి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన రాజలింగం యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌లను ధృవీకరించారు. ఎరువుల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని దుకాణదారులకు సూచించారు.



# మాగోడు పట్టించుకోండి

- కంచర్ల గ్రామానికి నాలుగు ట్రిప్పుల బస్సు సౌకర్యం
- పాఠశాల, కళాశాల వెళ్లే వారిని దృష్టిలో ఉంచుకొని
- కామారెడ్డి డిపో ఇన్చార్జి మేనేజర్ కి వినతి పత్రం

**కామారెడ్డి (ఆర్ సి)బిక్కనూరు, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు వారి గ్రామం నుండి జిల్లా కేంద్రమైన కామారెడ్డికి వెళ్లాలంటే సకాలంలో బస్సులు లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని, అవి కూడా సమయానికి లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇటీవల కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ డిపో మేనేజర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందులో సర్పంచ్ అరుణ స్వామి యాదవ్, మహేందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉదయం, రాత్రి వేళల్లో బస్సు సౌకర్యం ఉంది కానీ, మధ్యాహ్న సమయంలో పెద్ద మల్లారెడ్డి వరకు వచ్చిన బస్సును కంచర్ల గ్రామానికి వచ్చే విధంగా , రాత్రి చివరి బస్సు పెద్దమల్లారెడ్డి నుండి కంచర్ల వరకు వచ్చేలా చొరవ



తీసుకోవాలని, ఈ సమయాల్లో గ్రామానికి బస్సు రావడం వల్ల కళాశాలలకు వెళ్లిన విద్యార్థిని, విద్యార్థులకు ఎంతో మేలు చేసిన వారవుతారని వారు వినతిపత్రంలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్



**రాజంపేట జనవరి 30 (ప్రజాజ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు మార్కౌట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకం ప్రకారం ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ఈ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**రామారెడ్డి జనవరి 30 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ ఆకస్మికతనికి చేయడం జరిగింది. మెనూ ప్రకారం పిల్లలకి భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి తెలపడం జరిగింది. కస్తూర్బా పాఠశాల ఆవరణలో అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్, వార్డ్ మెంబర్ బిట్ల రవి, పిప్పరి లింబాద్రి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పశుపతి, కందుల స్వామి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం





**కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, జనవరి 30 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలం మల్లుపల్లి గ్రామంలో గిరిధవర్ బాలయ్య ఆధ్వర్యంలో, పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.సమాజంలోని ప్రతి వ్యక్తి కులం, లింగం, మతం అనే తేడాలు లేకుండా రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను, స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవాలని బాలయ్య సూచించాడు. ఈ కార్యక్రమంలో జిపిఓ లింగయ్య, ఎస్ సి హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సాయిలు, సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ సుజాత, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత

**రామారెడ్డి జనవరి 30 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి గ్రామానికి చెందిన బండారి రాజు అతని కూతురు అనారోగ్యానికి గురై నిమ్స్ లో చికిత్స కు వెళ్లగా వైద్య చికిత్సల నిమిత్తం ఆపరేషన్ కొరకు డాక్టర్స్ గుండె మరియు కిడ్నీలో ఆపరేషన్ చేయాల్సి ఉందని ఇందుకు గాను నాలుగు లక్షలు ఖర్చు అవుతుంది అని చెప్పడం జరిగింది.స్థానిక నాయకుల దృష్టి కీ తీసుకోరాగా వారు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి సహాయ నిమిత్తం తీసుకువెళ్లగా బండారి రాజు కు వెంటనే స్పందించి 2 లక్షల ఎల్ ఓ సి,వెంటనే ఇవ్వడం జరిగింది.బండారి రాజు మాట్లాడుతూ సేవ గుణం ఉన్న ఎమ్మెల్యే ఎల్లారెడ్డి నియోజకవర్గలో ఉండడం ధన్యవాదములు తెలపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి రావుఫ్,మండల కో ఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్,శేఖర్ తదితరులు బాధితుడు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం



**రాజంపేట జనవరి 30 (ప్రజాజ్యోతి)**
రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్, బస్వన్నపల్లి గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం మార్కౌట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన ప్రారంభించాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మార్కౌట్ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు అందించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచులు పేర్కొన్నారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, కొండాపూర్ గ్రామ సర్పంచ్ కీసర కృష్ణ, ఉప సర్పంచ్ వెంకా గౌడ్, బస్వన్నపల్లి గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, గ్రామ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్‌కి ఘన సన్మానం



**కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, జనవరి 30 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలం కంచర్ల గ్రామ 9వ వార్డు మెంబర్ రజనీకాంత్ రెడ్డి ఎన్నికల్లో విజయం సాధించినందుకు గాను, ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనిచేయాలని కోరుకుంటూ మహిళా సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది

## శిథిల విద్యుత్ స్తంభాల తొలగింపు

**రాజంపేట జనవరి 30 (ప్రజాజ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం పలు వీధుల్లో విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టారు. గాంధీ గల్లీ, ఎస్సీ కాలనీ పిట్లగల్లి, కుమ్మరి గల్లీల్లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనుల ద్వారా ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, లైన్మెన్ ఎండి మహమ్మద్, జూనియర్ లైన్మెన్ సుధాకర్‌తో పాటు విద్యుత్ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# బీబీపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ ధర్నా

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 30**

బీబీపేట మండల కేంద్రంలో గల గాంధీ చౌరస్తా వద్ద భారతీయ రాష్ట్ర సమితి బిబిపేట శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ కు సెక్ నోటీసు పంపించడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల నెరవేర్చకుండా ప్రజలను తప్పు త్రోవ పట్టించాలని ఉద్దేశంతో ప్రతిపక్ష నేత కెసిఆర్ కు సిట్ నోటీసులు పంపడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు ఇవ్వకుండా డ్రామా చేయడం సరైనది కాదని, మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు వేల ఆసరా పింఛన్ ఇవ్వడం లేదని, రుణమాఫీ పూర్తిగా చేయకపోవడం, ఇచ్చిన మాటలు మర్చిపోవాలని ప్రతిపక్షంపై కక్ష తీర్చుకోవడం సరికాదని వారు ఆరోపించారు. ఇట్టి నోటీసులను వాపస్ తీసుకోకపోతే రాష్ట్రంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ బాలమణి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేటలో ఘనంగా గాంధీ వర్ధంతి...



**నాగిరెడ్డిపేట్,జనవరి30(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. దేశం కోసం మహాత్ముడు చేసిన త్యాగాలు స్మరించుకుందాం . సత్యం అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రం సాధించిన బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పెట్ సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్,నాగిరెడ్డిపేట్ ఉపసర్పంచ్ బాలాజీ,నాయకులు మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠ వ్యాధిపై అవగహన, ప్రతిజ్ఞ కార్యక్రమం



**గాంధారి, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో కుష్ఠ వ్యాధి నివారణకు సంబంధించిన ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కుష్ఠ వ్యాధిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ప్రజలను పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనల ప్రకారం, ఉత్నూర్ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో కుష్ఠ వ్యాధుల నిరోధక చర్యలను వైద్య, ఆరోగ్య సిబ్బంది నిరంతరం చేపడుతున్నారు. కుష్ఠ వ్యాధిపై అవగాహన పెంచుకోవడమే కాక, ముందస్తు గుర్తింపు మరియు సమయానుకూల చికిత్సకు ప్రజలు సహకరించాలి అని ఆరోగ్య సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమ్మాయి రేణుక-సంజీవ్ యాదవ్, ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్, వార్డు మెంబర్ లు, పంచాయతీ సెక్రటరీ నాగరాజు, ఏఎన్ఎం సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



**గాంధారి, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం గుర్జాల్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం బైక్ అదుపు తప్పడంతో వ్యక్తి మృతి చెందాడు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బొమ్మరి శేఖర్ వయసు (45 ) తాడ్వాయిలో ఫంక్షన్ ముగించుకొని సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో, గుర్జాల్ గ్రామ శివారులోని మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి పొలాల్లో కొట్టుకుపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తలకు తీవ్ర రక్తగాయం ఏర్పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్. ఐ. ఆంజనేయులు తెలిపారు. గుర్జాల్ గ్రామస్తులు ఘటన గురించి సమాచారం అందించగా, శేఖర్ భార్య పద్మ అక్కడ చేరి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయబడిందని ఎస్. ఐ. ఆంజనేయులు తెలిపారు.

## కుష్ఠు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**గాంధారి, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో కుష్ఠు వ్యాధి నివారణకు సంబంధించి ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్ఠు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ప్రజలను పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు ఉత్నూర్ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో కుష్ఠు వ్యాధుల నివారణలో భాగంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది నిరంతరం చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కుష్ఠు వ్యాధిపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ముందస్తు గుర్తింపు, చికిత్సకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం సభ్యులు, పంచాయతీ సెక్రటరీ సంజీవులు, ఏఎన్ఎం సంగీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

**మాచారెడ్డి జనవరి 30.(ప్రజా జ్యోతి)**

శుక్రవారం మాచారెడ్డి మండలం కేంద్రం ఇటీవల లచ్చపేట గ్రామంలోని అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ చెప్యాల లక్ష్మారెడ్డి ని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, మాచారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలచంద్రం, ఈ కార్యక్రమంలో బూస శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హంజి నాయక్, భూక్య నర్సింలు బూస దేవరాజు, కుమ్మరి బాలరాజు,అబ్దుల్ ఖాన్, తోకల కిషన్, మల్లేష్, హేమ్లా నాయక్, భూక్యా స్వామి, రమేష్, తుమ్మ శ్రీనివాస్, ఆల్లె బ్రహ్మం సోషల్ మీడియా ఇంచార్జ్ షేక్ ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు



## బీబీపేటలో గాంధీ వర్ధంతి




**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 30**

బిబిపేట మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బస్టాండు వద్దగల మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి జుర్రీగల శ్రీనివాస్, వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, జోన్ చైర్మన్ తుడుపునూరి నాగభూషణం మరియు గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదగిరి, కార్యదర్శి శ్రీనివాస్, చంద్రశేఖర్, వెంకటేశం, బైరయ్య, రాజశేఖర్,రాజేందర్, బాలచంద్రం, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## రాజంపేటలో విద్యుత్ నిలిపివేత

**రాజంపేట జనవరి 30 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో నేడు విద్యుత్ మరమ్మతుల పనులు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. బస్టాండ్ ఏరియా, పిట్లగల్లి, కుమ్మరిగల్లి ప్రాంతాల్లో జరుగుతున్న మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రాజంపేట ఏజీఎల్ ఫీడర్ పరిధిలోని వ్యవసాయ బోర్‌బావులకు కూడా ఈ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.



# గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎదగాలని మండల స్థాయి క్రీడల పోటీలు






**ధర్పల్లి: జనవరి /30 (ప్రజా జ్యోతి)**
సీఎం కప్ ఆటల పోటీలు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఎమ్మార్వో శాంత పాల్గొన్నారు మారుమూల గ్రామాల నుండి ప్రపంచం వరకు మనం ఎదగాలంటే ప్రతి విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి విద్యార్థులను విజేతల రూపకల్పన చేయడానికి ఈ క్రీడలు దోహదపడతాయని తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా రూపకల్పన చేస్తున్న కార్యక్రమంలో కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి మూడు ఆటలలో ప్రతిభవంతులని గుర్తించబడ్డాయి ప్రథమ బహుమతులు ద్వితీయ బహుమతులు పలు ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు అందించడం జరిగింది విద్యార్థులపై చదువు భారం పడకుండా ఇలా ఆటలు నిర్వహి స్తే మానసిక ప్రశాంతతను కోల్పోకుండా ఉపయోగపడతాయని ఆయన అన్నారు ఈ ఆటల కార్యక్రమంలో దర్పల్లి, దుబ్బాక, రామడుగు, మద్దుల్ తాండ, హొన్నాజిపేట్, రేకులపల్లి, పాఠశాలలోనీ విద్యార్థులు పాల్గొన్నారు ఈ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఎమ్మార్వో శాంత, ఎంపీ ఓ రాజేష్, దుబ్బాక ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, పిడి సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు దేవిదాస్, సాయిలు, దీక్షిత్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# 22వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

## రామరాజుకు కాలనీవాసుల మద్దతు.




**బోధన్ జనవరి 30 (ప్రజాజ్యోతి)**
బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామరాజు మున్సిపల్ ఎన్నికల నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి వార్డు పరిధిలోని కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ మద్దతును ప్రకటించారు. నామినేషన్ దాఖలు అనంతరం రామరాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల పారదర్శక అమలు కోసం నిరంతరం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు, కార్యకర్తలు మాట్లాడుతూ, వార్డు ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకుడిగా రామరాజు గెలుపు కోసం ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. కాలనీవాసులు కూడా తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలంగా నిలబడే దిశగా ఈ నామినేషన్ కీలకంగా మారిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# బోధన్ మున్సిపాలిటీ ఎన్నికలు... నామినేషన్ల స్వీకరణకు ముగింపు






**బోధన్ జనవరి 30 (ప్రజాజ్యోతి)**
బోధన్ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ మూడవ రోజుతో ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 38 వార్డులకు కలిపి 342 నామినేషన్ పత్రాలను వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, వారి అనుచరుల రాకపోకలతో వాతావరణం సందడిగా మారింది. నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డులకు గాను 245 మంది అభ్యర్థులు మొత్తం 342 నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీల వారిగా అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి 112, భాజపా నుంచి 43, బీఆర్ఎస్ నుంచి 90, ఏఐఎం నుంచి 62, బీఎస్పీ నుంచి 4, సీపీఐ(ఎం) నుంచి 2, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి 2, స్వతంత్ర అభ్యర్థుల నుంచి 19, ఇతర రాజకీయ పార్టీల నుంచి 8 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎక్కడా గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా కొనసాగేందుకు రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.





## కౌన్సిలర్‌గా గెలిపించండి వార్డును అభివృద్ధి చేస్తా



**ఆర్మూర్, జనవరి 30(ప్రజాజ్యోతి)**
ఆర్మూర్ మున్సిపల్ లోని 9 వార్డ్ నుండి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నను వార్డు ప్రజలు నన్నూ ఆశీర్వదించండి మి అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేయడానికి దేనికి వెనుకడానని చెప్తున్నా మీతోనే ఉంటూ ప్రతి ఒక్కరి సమస్య లు ఎవున్న పరిష్కారం చేస్తానని అన్నారు. 9వార్డ్ కౌన్సిలర్ గా గెల్పించండి అని సేయింట్ పాల్ స్కూల్ అధినేత ఎనోక్ పాల్ కోరారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం





**భీమ్‌గల్ జనవరి 30 (ప్రజాజ్యోతి )**
మున్సిపల్ రెండవ విడత సాధారణ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నాటికి నామినేషన్ల పర్వం ముగిసింది. పట్టణం లో మొత్తం 12 వార్డులు ఉండగా 113 నామినేషన్ పత్రాలను వివిధ పార్టీ ల అభ్యర్థులు సమర్పించడం జరిగింది. ఉదయం 10 గంటలకు నామినేషన్ల సమర్పణ ప్రారంభం కాగా సాయంత్రం ఐదు గంటల వరకు చివరి రోజు 84 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. నామినేషన్ పర్వం ప్రారంభం అయిన మొదటి రోజు 4, రెండో రోజు 25, చివరి రోజు 84 నామినేషన్ పత్రాలు అభ్యర్థులు సమర్పించారు. ముగింపు నాటికి మొత్తం 113 నామినేషన్ పత్రాలు దాఖలు అయినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. బీఎస్పీ నుండి 5, బీజేపీ నుండి 28, కాంగ్రెస్ నుండి 39, బీఆర్ఎస్ నుండి 27, ఇండిపెండెంట్ అభ్యర్థులు 10 మంది, జనసేన, ఇతర స్టేట్ లలో నమోదు చేసుకున్న పార్టీ ల నుండి 4 నామినేషన్ లు వచ్చినట్టు అధికారులు తెలిపారు.





# విద్యార్థినులను ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్.





**బోధన్ జనవరి 30 (ప్రజాజ్యోతి)**
మున్సిపల్ ఎన్నికల విధుల కారణంగా తీవ్రమైన పని ఒత్తిడి మధ్యలోనూ, తనను కలిసేందుకు వచ్చిన విద్యార్థినుల కోసం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన విలువైన సమయాన్ని వెచ్చించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ వచ్చిన విషయం తెలుసుకున్న సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా పాలనాధికారిని కలిసేందుకు కళాశాల వద్దకు చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో వారిని గమనించిన కలెక్టర్, బాలికలను తన వద్దకు పిలిపించుకుని ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థినులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని హితవు పలికిన కలెక్టర్, వారికి చాక్లెట్లు పంచిపెట్టారు. జిల్లా కలెక్టర్‌ను నేరుగా కలిసిన ఆనందాన్ని విద్యార్థినులు ఆస్వాదిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆప్యాయత, సాన్నిహిత్యం విద్యార్థినుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన... కలెక్టర్ విస్తృత పర్యటన.





**బోధన్ జనవరి 30 (ప్రజాజ్యోతి)**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ చివరి రోజైన శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విస్తృతంగా పర్యటించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, నామినేషన్ పత్రాల స్వీకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలోని బడా బజార్ వాటర్ ట్యాంక్ మున్సిపల్ జోన్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. చివరి రోజు సాయంత్రం 5 గంటల లోపు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం కల్పిస్తున్నారా లేదా అన్న అంశాన్ని ప్రత్యేకంగా గమనించారు. నామినేషన్ కేంద్రాల ఆవరణలో నిరీక్షిస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులకు కల్పిస్తున్న సదుపాయాలపై దృష్టి సారించిన కలెక్టర్, తాగునీరు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. హెల్ప్‌డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలు, నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్‌లు సకాలంలో ప్రదర్శించాలని, దాఖలైన నామినేషన్ వివరాలను రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠినంగా అమలయ్యేలా చూడాలని, ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సిరికొండలో ఘనంగా సీఎం కప్ మండల స్థాయి పోటీలు ముగింపు





**నిజామాబాద్ రూరల్: జనవరి, 30 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలోని ప్రతిభ స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు, ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, ఎంఈఓ రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈడీలు, పీటీలతో పాటు సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు మాట్లాడుతూ,
“గెలిచినవారు అతిశయపడవద్దు.. ఓడినవారు నిరుత్సాహపడవద్దు. గెలుపు--ఓటములు ఆటల్లో సహజమే. ఓటమి గెలుపుకు నాంది. పట్టుదలతో సాధన చేస్తే మరోసారి మీరే విజయం సాధిస్తారు” అంటూ క్రీడాకారులను ప్రోత్సహించారు.ఆటలు ఆడడం ద్వారా శరీరానికి శక్తి లభించడమే కాకుండా, చదువుల పట్ల కూడా మంచి ఏకాగ్రత, జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. మారుమూల ప్రాంతమైన సిరికొండ మండలం నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటుండటం గర్వకారణమని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, టెన్త్ వరకు చదివి మిలిటరీ, ఆర్మీలో చేరి దేశ సేవ చేస్తున్న యువత సిరికొండ నుంచే ఉన్నారని గుర్తు చేశారు. ఆటలతోపాటు విద్యలోనూ రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.



# అట్టహాసంగా ముగిసిన సీఎం కప్ క్రీడ పోటీలు

**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి.30**
ఇందల్వాయి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్‌టోర్నమెంట్ పోటీలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు తెలిపారు.. ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు సర్పంచ్ లోకాని గంగామని గంగారం ఎంఈఓ గాయత్రి మేడం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్ బహుమతులను అందజేశారు. మహిళల పోటీలు వాలీబాల్ పోటీలలో గంగారం తండా మొదటి బహుమతి గన్నారం గ్రామం రెండో బహుమతి గెలుపొందారు పురుషుల విభాగంలో గన్నారం ఫస్ట్ ప్రైజు మొదటి బహుమతి మేఘన తండా రెండో బహుమతి కబడ్డీ పోటీలలో మహిళలు వెంగల్పాడు తండా మొదటి



బహుమతి ఇందాల్వాయి గ్రామం రెండవ బహుమతి పురుషుల విభాగంలో మేఘ్య నాయక్ తండ మొదటి బహుమతి గండి తండ రెండో బహుమతి కోకో పోటీలలో మహిళలు గన్నారం మొదటి బహుమతి తిర్మన్పల్లి రెండవ బహుమతి పురుషుల విభాగంలో మొదటి బహుమతి ఇందల్వాయి గ్రామము రెండో బహుమతి గెలుపు పొందారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు గ్రామ సర్పంచ్ లోకని గంగామణి గంగారం సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుధాకర్ నాయక్ ఇందల్వాయి గ్రామ ఉపసర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ పిటి సార్లు. సురేష్ రాజేష్ సాయి రాధా సునీత రాజ్ కుమార్ సిగ్మావివిధ గ్రామాల సర్పంచులు వార్డు



సభ్యులు పంచాయతీ కార్యదర్శి భరత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

